క్లుప్తంగా

సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాసం



సరస్వతీ ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

మిర్యాలగూడ : మండలంలోని అవంతీపురం గ్రామంలోని సరస్వతీదేవి ఆలయంలో సోమవారం మూల నక్షత్రం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు, వేదపండితులు వేదా ఆశీర్వచనం చేయగా 200మందికి పైగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్‌బాబు, బొప్పన రత్నగిరిరావు, సత్యనారాయణ, జయశంకర్, ఆలయ ఈవో రాంచందర్‌ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు రాధాకృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

డ్రగ్స్ రహిత సమాజానికి కృషిచేయాలి



దేవరకొండకు చేరిన ప్రభాకర్ బైక్ యాత్ర

దేవరకొండ: గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని, ఇందుకుగాను బైక్ యాత్ర చేపట్టినట్లు సూర్యాపేట జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. తాను చేపట్టిన బైక్ యాత్ర సోమవారం దేవరకొండ పట్టణానికి చేరిన సందర్భంగా ప్రభాకర్ మాట్లాడారు. బైక్ యాత్ర ప్రారంభించి ఎనిమిది రోజులు పూర్తయిందని ఇప్పటి వరకు 14వందల కిలోమీటర్లు ప్రయాణించి డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.

కొండమల్లేపల్లి మీదుగా సాగిన బైక్‌యాత్ర

కొండమల్లేపల్లి : డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ చేపట్టిన బైక్ యాత్ర సోమవారం కొండమల్లేపల్లికి చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు.

వైరుధ్యాలు సృష్టించే పార్టీలకు బుద్ధి చెప్పాలి

మిర్యాలగూడ అర్బన్ : గిరిజనుల మధ్య వైరుధ్యాలు సృష్టించే పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్ అన్నారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులుగా ఉంటూ గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సోయం బాబురావు, తెల్లం వెంకట్రాంలు అనడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. విద్వేశాలు రెచ్చగొడుతూ, ఘర్షణ సృష్టించే వారిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బాబునాయక్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్



జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకులు

వేములపల్లి: హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్‌ద్వారా ఆర్ఎస్ఎస్ ఎంతో కృషిచేస్తుందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ కార్యావాహ ఎర్ర నర్సింగ్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా శెట్టిపాలెం జెడ్పీహైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కందుల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ



ట్రోఫీతో సౌమ్య

కనగల్ : హైదరాబాదులో జరిగిన 17వ జాతీయ హ్యాండ్‌బాల్ పోటీల్లో కనగల్ మండల పరిధిలోని జి.యడవెల్లి ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న పర్సనబోయిన సౌమ్య ప్రథమ స్థానం సాధించినట్లు ఎంఈఓ పద్మ సోమవారం తెలిపారు. సౌమ్యను ఎంఈఓ వల్లపట్ల పద్మ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డి.విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, కవిత, సీఆర్పీ సంతోష్‌కుమార్‌లు అభినందించారు.

వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



మిర్యాలగూడ : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నాగార్జున సాగర్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



హాలియా : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



త్రిపురారం : రామాలయం వద్ద..



పెద్దవూర : బతుకమ్మకు పూజలు చేస్తున్న పూజారి



హాలియా : బతుకమ్మతో వస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్, భార్య భవాని, తల్లి నోముల లక్ష్మి



నిడమనూరు : దుర్గాదేవి ప్రాంగణంలో..



వేములపల్లి : మొల్కపట్నంలో..



కొండమల్లేపల్లిలో..



గుర్రంపోడు : కొప్పోలు రామాలయంలో..



మిర్యాలగూడ టౌన్ : ముత్తిరెడ్డికుంటలో..



పెద్దవూర : ప్రత్యేక అలంకరణలో బతుకమ్మ



వేములపల్లి : శెట్టిపాలెంలో..



పెద్దవూర: తుంగతుర్తిలో...

పాలేరువాగు బ్రిడ్జి పనులను పూర్తిచేయాలి



పాలేరు వాగు బ్రిడ్జిని పరిశీలించి మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

మాడుగులపల్లి : మండలంలోని ఆగామోత్కూర్ పాలేరు వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం సీపీఎం బృందం బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు లేమితో బ్రిడ్జి నిర్మాణ పనులను నిలిపివేయడంతో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు, రైతులు రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలంలో వాగులో నీటి ఉధృతి పెరుగుతుందని దీంతో రైతులు, గీత కార్మికులకు 5కిలోమీటర్లు చుట్టు తిరిగి వెళ్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టి సుమారు రెండేళ్లు పూర్తయిన ఇప్పటి వరకు పనులు పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దృష్టిసారించి మిగతా నిధులు కేటాయించి బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల నాయకులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, పుల్లెంల శ్రీకర్, పఠాని శ్రీను, బంటు రాజు, రైతులు అండెం గిరి, బంటు సైదులు, పిల్లల మధు, దాసరి శ్రీను, రవి, పాల్గొన్నారు.

టెండర్లలో బినామీలను అడ్డుకుంటాం



మాట్లాడుతున్న గుండు శ్రీరాములు గౌడ్

మిర్యాలగూడ అర్బన్ : మద్యం వ్యాపారంలో తలపండిన కొందరు పెట్టుబడిదారులు బినామీల పేరుతో టెండర్లు వేసి గౌడ కులస్తులకు ప్రభుత్వం రిజర్వ్ చేసిన మద్యం దుఖాణాలను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని గౌడ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు శ్రీరాములు గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గీతవృత్తిదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని 15శాతం మద్యం దుఖాణాలకు కేటాయించిందన్నారు. వీటిని దొడ్డిదారిలో కొందరు దక్కించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడమే కాకుండా ప్రతి ఘటన చర్యలకు దిగుతామని హెచ్చరించారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో గీత వృత్తికార్మికులకు 7 వైన్స్ షాపులు కేటాయించగా వాటిని టెండర్ ప్రక్రియ ద్వార దక్కించుకునేందుకు గౌడ సంక్షేమ సంఘం సిద్ధంగా ఉందన్నారు. డివిజన్ పరిధిలోని గౌడ కులస్తులంతా సంక్షేమ సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. సంక్షేమ సంఘం ఆద్వర్యంలో నిర్వహించే వైన్స్‌ల నుంచి వచ్చే ఆదాయాన్ని భవన నిర్మాణం కోసం ఖర్చు చేయడంతో పాటు పేద కుటుంబాలను ఆదుకునేందుకు సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని అన్నారు. సంక్షేమ భవన నిర్మానాం కోసం రూ.50 లక్షల నిధులు కేటాయిస్తామని రవాణాశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం పట్ల గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి జెరిపోతుల రాములు గౌడ్, పెద్దిశ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసి పందిర్ల అంజయ్య గౌడ్, ఉదయ్‌బాస్కర్, చొగాని వెంకన్న గౌడ్, పాల్గొన్నారు.

'స్థానిక' రిజర్వేషన్లలో ఎస్సీలకు న్యాయం చేయాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దేవరకొండ: దేవరకొండ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో ఎస్సీలకు అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ సంఘాల నాయకులు సోమవారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీలకు ప్రాతినిథ్యం లేకుండా వారి హక్కులను కాలరాసేలా రిజర్వేషన్లు కేటాయించారని ఆరోపించారు. ఎనిమిది మండలాలకు గాను ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు మొత్తం 16 ఉండగా వీటిలో ఒక్క స్థానాన్ని కూడా ఎస్సీలకు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు, అంకూరి నర్సింహ, ఎర్ర కృష్ణ, ఏకుల సురేష్, పొట్ట మురళి, కంబాలపల్లి వెంకటయ్య, ఆనంద్, సుందరయ్య, నూనె సురేష్, సైదులు, దినకర్, విజయ్ పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగానికి హర్షవర్ధన్ ఎంపిక



నాగర్ కర్నూల్ కలెక్టర్ సంతోష్‌ను కలిసి మొక్క అందజేస్తున్న హర్షవర్ధన్

మిర్యాలగూడ టౌన్ : ఇటీవల విడుదలైన గ్రూప్–1లో రాష్ట్ర స్థాయిలో ఆరో ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగానికి ఎంపికై య్యాడు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన హర్షవర్ధన్. పట్టణంలోని చైతన్యనగర్(సరస్వతినగర్)కు చెందిన పూనాటి తిరుపతిరావు–రాజ్యలక్ష్మిల దంపతుల కుమారుడు హర్షవర్ధన్ సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ బధావత్ సంతోష్‌కు జాయినింగ్ రిపోర్టు అందించి అనంతరం మొక్కను అందజేశారు. హర్షవర్ధన్ మిర్యాలగూడలో పదో తరగతి వరకు, విజయవాడలో ఇంటర్మీడియేట్, హైదరాబాద్‌లో బీటెక్‌ను పూర్తి చేశాడు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోనే అమోజాన్‌లో పని చేస్తూనే పట్టుదలతో చదివి గ్రూప్–1 ఉద్యోగం సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా నాగర్‌కర్నూల్‌కు వెళ్లాడు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ప్రోత్సహంతోనే పట్టుదలతో చదివి గ్రూప్ –1 ఉద్యోగాన్ని సాధించినట్లు పేర్కొన్నారు.

మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి కృషి



మిర్యాలగూడ : డ్రైయినేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



వృద్ధ దంపతులను గృహప్రవేశం చేయించి సన్మానిస్తున్న ఎమ్మెల్యే, దాత చందునాయక్

● మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఆయన పట్టణ శివారులోని పందిర్లపల్లి పెద్దచెరువు, చిన్న చెరువులకు మరమ్మతులు, పలు చోట్ల నూతన డ్రైయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో రూ.93కోట్లతో నూతన నీటి సరఫరా పనులను చేపడుతున్నామని అవి పూర్తికాగానే కొత్తగా 6,800 ఇండ్లకు నీటి సరఫరా చేపడతామన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి కృషి చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వృద్ధ దంపతులకు ఇల్లు నిర్మించి ఇవ్వడం అభినందనీయం

మిర్యాలగూడ మండలం సామ్యాగానితండాకు చెందిన నిరుపేద వృద్ధ దంపతులైన కేతావత్ రాములు కమిలిల ఇల్లు కొన్ని నెలల క్రితం అగ్ని ప్రమాదంలో పూర్తి కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ చందునాయక్ తన సొంత ఖర్చులతో వృద్ధ దంపతులకు ఇల్లు నిర్మించారు. సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గ్రామానికి వచ్చి గృహప్రవేశం చేసి మాట్లాడారు. చందునాయక్‌ను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మమంద సంగీతరావుకు మంజూరైన రూ.28 వేల సీఎం సహాయ నిధి చెక్కును సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డిగూడెం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, మంద సైదులు, తిప్పన రవీందర్‌రెడ్డి, వంగాల కృష్ణారెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, పోలే రవి, మంద రమేష్, మచ్చ నాగరాజు తదితరులున్నారు.

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



త్రిపురారం : విద్యానగర్ కాలనీలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



హాలియా : వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



తిరుమలగిరి (నాగార్జునసాగర్)లో..



వేములపల్లి : అన్నపరెడ్డిగూడెం దుర్గామాత సన్నిధిలో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందిస్తున్న ఆంజనేయులు

త్రిపురారం : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం మండల కేంద్రం విద్యానగర్ కాలనీలో దుర్గామాతా మండపం వద్ద సుమారు 2000మందికి అలాగే అడవిదేవులపల్లి రోడ్డులో శ్రీ కోదండరామచంద్ర స్వామి ఆలయం సమీపంలో దుర్గామాతా మండపం వద్ద సుమారు 2500 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. త్రిపురారం ఎస్ఐ గైకూరి నరేష్ హాజరై ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వహకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హాలియా : దేవీశరన్నరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా అమ్మవారు సోమవారం సరస్వతి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. హాలియా పట్టణంలో దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఎనిమిదో రోజు అమ్మవారిని సరస్వతి దేవీగా అలంకరించారు. పట్టణంలోని సాయి ప్రతాప్ నగర్‌లో స్వయం భూ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉత్సవాల్లో భాగంగా చండీ హోమం, నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాబాస్యం చేయించారు. కార్యక్రమంలో పలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేవరకొండ: దేవరకొండలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం అమ్మవారు భక్తులకు సరస్వతీదేవిగా దర్శనమిచ్చింది. పట్టణంలోని మార్కెండేయస్వామి, కన్యకాపరమేశ్వరి దేవాలయాలతోపాటు పలు మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు అమ్మవారు భక్తులకు సరస్వతి దేవిగా దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా చిన్నారుల చేత అక్షరాభ్యాసం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధర చార్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

నిడమనూరు: దేవి నవరాత్రి ఉత్సవాలు మండలంలోని నారమ్మగూడెంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవారి మండపం ప్రాంగణంలో నిర్వహించిన కుంకుమార్చనలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అమ్మవారిని మహా సరస్వతీ దేవిగా అలకరంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి సత్తిరెడ్డి, గడ్డం సైదిరెడ్డి, దుబ్బాకుల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని అన్నపరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం దుర్గామాత సరస్వతి దేవీగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చల్లా ఆంజనేయులు అమ్మవారి సన్నిధిలో పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద అమ్మవారు సోమవారం సరస్వతి మాతగా పూజలందుకుంది. ఈ కార్యక్రమంలో శేఖర్, పాల్గొన్నారు.

పెద్దవూర : దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని పీర్ల కొట్టం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి సోమవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి



పోలీస్‌స్టేషన్‌లో వాహనాలను పరిశీలిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

వేములపల్లి : పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. సోమవారం ఆయన వేములపల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. కేసుల వివరాలను చి ఎస్ఐ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకుని మాట్లాడారు. దసరా పండుగ సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట సీఐ పీఎన్ డీ.ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఉచితంగా మందులు పంపిణీ చేయాలి

పెద్దవూర: గొర్రెలు, మేకల పెంపకందారులకు ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండలంలోని పులిచర్ల గ్రామంలో గొర్రెల మేకల సంఘం కార్యదర్శి వీరబోయిన అనిల్ ఆద్వర్యంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి పర్మినెంట్ పశువైద్యాధికారిని నియమించాలని, చనిపోయిన గొర్రెలు, మేకలకు ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30న మునుగోడులో నిర్వహించనున్న గొర్రెల, మేకల సంఘం ఎనిమిదవ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరబోయిన ముత్యాలు, కొండలు, మంగమ్మ, వెంకటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు విజయవంతం

● మందడి సంధ్యారెడ్డి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కాలేజీ ఆవరణలో ఈ నెల 25 రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు విజయవంతం అయ్యాయని రెడ్డి జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు మందడి సంధ్యారెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాలనీల నుంచి మహిళలంతా స్వచ్ఛందంగా బతుకమ్మలను పేర్చుకుని వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు గాదె సైదిరెడ్డి, యువజన అధ్యక్షుడు మైల మురళీధర్‌రెడ్డి, కందిమల్ల నాగమణిరెడ్డి, కోమటిరెడ్డి అరుణబుచ్చిరెడ్డి, యాస సరళరెడ్డి, జినుగు జ్యోతిరెడ్డి, నామిరెడ్డి శ్రీలతరెడ్డి, మైల జ్యోతిరెడ్డి, శోభారెడ్డి, పాల్గొన్నారు.

1న పీఓపీ కార్మికుల సమావేశం

నల్లగొండ టౌన్: భవన నిర్మాణ రంగంలో పనిచేసే పీఓపీ కార్మికుల సమావేశం అక్టోబర్ 1న నల్లగొండ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండలో ఉండే పీఓపీ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసుకుని. ఐక్యంగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.